జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 3 | మే | 2026 • పేజీలు : 5



## మధిర కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి గా నిషికా పాత్రుడు..



**మధిర ప్రజాజ్యోతి** మధిర కోర్టులో అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా నియమితులైన నిషికా పాత్రుడు మధిర కోర్టు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల నుండి అధికారికంగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మధిర బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఆమెకు హృదయపూర్వక స్వాగతం పలికి అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రామరాజు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, ఏపీపి జన్ను భద్రయ్య,కట్టా పూర్ణ చంద్రరావు, కావూరి రమేష్, పల్లపోతుల కృష్ణారావు, కోట జ్ఞానేష్

మిగతా 2 లో...



• తేమ శాతం కోసం ప్రైవేట్ వ్యాపారులకు ఒక మిషన్.. • ప్రైవేట్ వ్యాపారుల మిషన్లకు 14 శాతం అంట.? • మార్క్ ఫెయిడ్ అధికారుల మిషన్ కు 34% అంట.? • ఇది నిజమో కాదో అధికారులే తేల్చాలి.? • సామాన్య రైతులే వారి టార్గెట్ అంట..? • దందా కొనసాగిస్తున్న ప్రైవేటు వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి • కోరుతున్న మండల రైతులు

### మొక్కజొన్న కొనుగోలులో...

5 లో..

# ప్రైవేట్ వ్యాపారుల దందా.?

మొక్కజొన్న పంట అమ్మకాలలో ప్రైవేట్ వ్యాపారులు, దళారుల దందా జోరుగా సాగుతున్నట్లు మండలంలో ప్రచారం జోరుగా సాగుతుంది. దీనితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.? సామాన్యులను ఆసరాగా చేసుకొని ప్రైవేట్ వ్యాపారులు ఈ దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.? వీరిపై అధికారులు దృష్టి సారించడం లేదంటూ జోరుగా ప్రచారం నడుస్తుంది. ప్రభుత్వం క్వింటాకు 2400 రూపాయలు మద్దతు ధర ప్రకటించినప్పటికీ మార్కెఫెడ్ అధికారులతో కుమ్మక్కై ప్రైవేట్ వ్యాపారులు మాత్రం అంతకంటే తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

• బోనకల్, ప్రజాజ్యోతి

## విద్య, వైద్యం కు ప్రభుత్వం పెద్దపీట



- రావణాసురుడు పాలన పోయి.. రాముడు పాలన తెచ్చుకున్నారు.
- రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తాం.
- నెలాఖరు లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు.
- ప్రజాదర్బార్ దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి.
- బోదులబండ ప్రజా దర్బార్ లో మంత్రి శ్రీనివాసరెడ్డి.

**నేలకొండపల్లి, మే 2 ప్రజాజ్యోతి:** తెలంగాణ ప్రభుత్వం విద్య,వైద్యం కు. పెద్దపీట వేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని బోదులబండ లో శనివారం జరిగిన ప్రజా దర్బార్ లో మోటాపురం, శంకరగిరితండా, రాజేశ్వరపురం, చెన్నారం, బోదులబండ,

మిగతా 2 లో...

## ఎస్ఎస్సి ఫలితాల్లో మధిర మండల టాపర్ నీ సత్కరించిన యుటిఎఫ్ నాయకులు



**మధిర ప్రజా జ్యోతి** ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 587 మార్కులు సాధించి మధిర మండల టాపర్ గా నిలిచిన కూరపాటి సంతోష్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ నాయకులు షేక్ నాగూర్ వలి, బి నాగరాజు, ఈ వీరయ్య లు ఘనంగా సత్కరించి శుభాశీస్సులు అందించారు. సంతోష్ కుమార్ భవిష్యత్తులో కూడా

మిగతా 2 లో...

## సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ప్రజలకు విస్తృతంగా అవగాహన
- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి మే02 (ప్రజాజ్యోతి)** సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ లో భాగంగా శనివారం సత్తుపల్లి లోని ఎమ్.ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పాల్గొన్నారు.సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్యలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను

మిగతా 2 లో...

## విద్య, వైద్యం కు ప్రభుత్వం పెద్దపీట







(మొదటి పేజీ తరువాయి...)

కోరట్లగూడెం, మండ్రాజుపల్లి, సుర్దేపల్లి, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై పెద్ద ఎత్తున దరఖాస్తులు అందించారు. ఈ సందర్భంగా నలబై శాతం డైట్ చార్జీలు, రెండు వందల శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచామని పేర్కొన్నారు. మాటల ప్రభుత్వం కాదని...ఇది చేతల ప్రభుత్వం అని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వం కు ఓటు వేసినా... వేయకపోయినా.. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్ల ను నెలాఖరు లోపు అందిస్తామని అన్నారు. నాలుగవ దశలో కూడ ఇళ్ల ను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. భూమి సమస్యలు న్యాయంగా ఉంటే వెంటనే పరిష్కారిస్తామని పేర్కొన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో అయ్యే సమస్యలను అక్కడే పరిష్కారించాలని...లేకుంటే 35 రోజుల నుంచి రెండు నెలల లోపు వాటిని పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. సాదాబైనామా దరఖాస్తుల ను కూడ పరిష్కారిస్తామన్నారు. ప్రభుత్వ భూములను సాదాబైనామా ద్వారా ఆక్రమించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితులలో అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ సభలో కలెక్టర్ దివాకర మాట్లాడారు...ప్రజా దర్బార్లో వచ్చిన ప్రతీ ధరఖాస్తు ను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆ స్థాయిలో కాకుంటే వారం లేదా మూడు నెలలోపు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. సమస్యలు న్యాయబద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతీ ధరఖాస్తు కు న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సభలో మండల స్థాయిలో ప్రతిభ చూపిన పదో తరగతి విద్యార్థులను మంత్రి చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, బైరు హరినాధ్బాబు,సమస్యలపై పెద్ద ఎత్తున దరఖాస్తులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. గత పదేళ్ల పాటు రావణాసురుడు పాలన ను పంపించి..రాముడు పాలన, ప్రజా ప్రభుత్వం ను తెచ్చుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనాటి దొరకు రాని ఆలోచనలను ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చామని అన్నారు. వారికి ప్రతీ సోమవారం నిధులు నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇళ్లను ఇవ్వకపోవటం వలన... ప్రజాదర్బార్లో ఇళ్ల దరఖాస్తులే అధికంగా వస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు నాయకులు కొడాలి గోవిందరావు, కట్టెకోల నాగార్జున, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, నంబూరి రామారావు, బోయిన వేణు, గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు






(మొదటి పేజీ తరువాయి...)

అజెండాగా తీసుకొని 99 రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయి లోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా ప్రతి సంబంధిత శాఖాధికారి కట్టుదిట్టంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ స్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమ సభల్లో ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం రాబోయే పథకాల అమలుకు ప్రణాళికలు రూపొందిచా రని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, వికలాంగ విద్యార్థులకు వాహనాలు తదితర కొత్త పథకాల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డులు కోసం అర్హులైన వారం దరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే మంజూరు చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమీపంలోకి తీసుకువచ్చే ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అయ్యి, గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాయని, ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించాయని తెలిపారు. నిజమైన పేద కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు అందుతాయని మరెన్నో పథకాలు త్వరలో పేద ప్రజలకు అందుతాయని దీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ అన్ని శాఖ ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురావద్దని, ప్రభుత్వ అభివృద్ధిలో మీ అందరి సహకారం ఉండాలని స్థానిక ఎమ్మెల్యేగా నా పూర్తి సహాయ సహకారాలు మీ అందరికీ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహనా కమల్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మెహన్ నాయక్, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, నీరజ, కౌన్సిలర్స్, పంచాయతీల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్ఎస్సి ఫలితాల్లో మధిర మండల టాపర్ నీ సత్కరించిన యుటిఎఫ్ నాయకులు

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్నత విద్యలో ఇదే ప్రతిభతో తల్లిదండ్రులకు, మధిర పట్టణానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇరువురు కూరపాటి రమేష్, జి విజయలక్ష్మి లు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపీపీ ఎస్ జిలుగుమాడు, ఎంపీపీ ఎస్ మధిర ప్రధానోపాధ్యాయులు గా ఉండటం వారి కుమారుడు అత్యధిక మార్కులు సాధించి టాపర్ గా నిలవడం అభినందనీయం అన్నారు. తల్లి తండ్రులు ఇరువురు టీఎస్ యుటిఎఫ్ సంఘ బాధ్యతల్లో మండల కార్యదర్శులుగా కీలకపాత్ర పోషించడమే కాక, సంతోష్ కుమార్ ప్రతిభ చూపటంలో చక్కటి ప్రోత్సాహాన్ని అందించారని కొనియాడారు. న్యూ టీచర్స్ కాలనీలోని వారి గృహాన్ని సందర్శించే సంతోష్ కుమార్ ను అభినందించిన వారిలో టీఎస్ యుటిఎఫ్ సంఘ మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బి.చెన్నయ్య, మహ్మద్ రఫి, సీనియర్ నాయకులు కె.ఆదాము, ఎర్రం పున్నారెడ్డి తదితరులు ఉన్నారు.

## మధిర కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి గా నిషికా పాత్రుడు..

(మొదటి పేజీ తరువాయి...)

టీ వెంకటరావు, రమేష్,సతీష్, విజయ కుమార్ పుట్ట శ్రీనివాస్ ,టి సంధ్య, వంశీ తేజ , కోర్టు సూపరింటెండెన్స్,కోర్టు సిబ్బంది , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు దీప్తి వేముల మరియు నిషికా పాత్రుడు మాట్లాడుతూ, మధిర కోర్టులో న్యాయం వేగంగా, పారదర్శకంగా అందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది సహకారంతో న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, అందరి సహకారం కోరుతూ తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని చెప్పారు.

# సింగరేణి శైలో బంకర్ బాధితులకు ప్రభుత్వ అండ

- అంబేద్కర్ నగర్, బీసీ కాలనీల పునరావాసాలకు ఏర్పాట్లు
- పునరావాసానికి తగిన స్థలాలను పరిశీలించాలని ఎమ్మెల్యే సూచన
- శుభవార్త తెలిపిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్
- జిల్లా నూతన కలెక్టర్ దివాకర్ లకు కాలనీవాసుల సన్మానం





**సత్తుపల్లి మే02(ప్రజా జ్యోతి)** సింగరేణి బొగ్గు రవాణాకు గత ప్రభుత్వం జనావాసాలకు అతి దగ్గరగా ఏర్పాటు చేసిన శైలో బంకర్ ను తమ ప్రాంతం నుండి తొలగించాలని కిష్టారం అంబేద్కర్ నగర్, బీసీ కాలనీవాసులు సుమారు 40 రోజులు చేపట్టిన ఆందోళనను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరిశీలించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ చొరవతో రెండు కాలనీల పునరావాసానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. కాలనీల పునరావాసానికి అనువైన స్థలాలను పరిశీలించి ఎంపిక చేసుకోవాలని, కాలనీ ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సూచించారు. ఈ మేరకు సత్తుపల్లి ఎం.ఆర్ గార్డెన్స్ లో శనివారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ను, బదిలీపై నూతనంగా విధులు చేపట్టిన ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ ను కాలనీవాసులు గ్రామ సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు నరుకుళ్ళ అప్పారావు తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ సింగరేణి శైలో బంకర్ కాలుష్యంతో మారణహోమంగా మారిన అంబేద్కర్ నగర్ బీసీ కాలనీల దుస్థితిని పరిశీలించి కాలనీ ప్రజలకు పునరావాసం ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టిన ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన ఉపసర్పంచ్ ఉమారాణి




**చింతకాని మే0 2ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు :** చింతకాని గ్రామ పంచాయతీ ముత్యాలమ్మ గుడి దగ్గర చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో చలివేంద్రంను ఉప సర్పంచ్ కోలా ఉమారాణి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతకాని గ్రామ సెక్రటరీ వార్డు సభ్యులు వేముల కొండలరావు,పొనుగోటి బాబు, గ్రామ ప్రజలు కోలా నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది.

## రైల్వే కాలనీ అంగన్వాడీ సెంటర్ నందు టీహెచ్ఆర్ సరుకులు పంపిని కార్యక్రమం

**చింతకాని మే 02ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు :** నాగులవంచ(రైల్వేకాలనీ)గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు ఏఎల్ఎంసి కమిటీ మీటింగ్ సర్పంచ్ లేతకుల నాగేంద్ర అధ్యక్షతన కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి కమిటీ సభ్యులకు సరుకులు పంపిణీ చేసే క్వాంటిటీ గురించి వివరించినారు అనంతరం మే01నుండి 31వరకు వేసవి సెలవులు కావున బాలింతలకు గర్భిణీలకు ప్రీ స్కూల్ పిల్లలకు బాలమృత్ కందిపప్పు గుడ్లు పాలు నూనె పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ లేత ఆకుల నాగేంద్ర,ఉపసర్పంచ్ బండి రమేష్,అంగన్వాడీ టీచర్ వసంత,కమిటీ సభ్యులు ఏఎన్ఎం ఆశా వర్కర్ పాల్గొనడం జరిగింది.

## డీఎస్పీ గా పదోన్నతి పొందిన స్వామిని అభిందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సిటీ క్రైమ్ రికార్డ్ (బ్రాంచ్ )విభాగంలో ఇన్స్పెక్టర్ గా బా ధ్యతలు నిర్వహిస్తూ డీఎస్పీ గా ఉద్యోగన్నతి పొందిన టీ . స్వామి ని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలిపారు.

## మధిర విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా వారోత్సవాలు





**మధిర ప్రజా జ్యోతి** టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీ ఆదేశానుసారం శనివారం మధిర సబ్ డివిజన్ స్థాయిలో మధిర పట్టణం, మధిర రూరల్, ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ల పరిధిలో భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు అన్ని సెక్షన్ కార్యాలయాల్లో సంబంధిత ఏఈలు తమ సిబ్బందికి తగు సూచనలు తెలియజేస్తూ విద్యుత్ సరఫరా లో లోపాలు తలెత్తినప్పుడు, నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేటప్పుడు, ఇతర విద్యుత్తు మరమ్మతులు నిర్వర్తిస్తున్నప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది శాఖ పరంగా సూచించిన అన్ని భద్రత ఉపకరణాలు కచ్చితంగా ఉపయోగించి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించవలసిందిగా కోరారు. అదేవిధంగా వినియోగదారులు విద్యుత్ వాడకంలో ప్రమాదాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు పాటించే విధంగా సూచనలు చేయాలని సిబ్బందిని కోరారు. సబ్ డివిజన్ స్థాయిలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మధిర పట్టణం, మధిర రూరల్, మామునూరు, ఎర్రుపాలెం సెక్షన్ల ఏఈలు ఎస్. అనిల్ కుమార్, ఎస్. మైథిలి, వి. గణేష్, జి. అనూషలు పాల్గొని సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు సెక్షన్ల పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బంది ఆయా సెక్షన్ కార్యాలయాల్లో పాల్గొని భద్రతా ప్రమాణాలు తప్పక పాటిస్తామని ప్రమాణాలు చేశారు.

## శ్రమశక్తి అవార్డ్ గ్రహీత కొత్తా సీతారాములుకు అభినందనలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శుక్రవారం కార్మిక దినోత్సవం సందర్భంగా సుహృద్భావ పారిశ్రామిక సంబంధాలు , కార్మిక సంక్షేమమునకు విశేష కృషి చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డును జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు హైదరాబాదులో రవీంద్ర భారతిలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త సీతారాములు కు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కార్మిక సంక్షేమం కొరకు విశేష కృషి చేసినందులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డ్ కొత్తా సీతారాములు కు ఇవ్వటం అభినందనీయమని, జిల్లాలో ఐ యన్ టి యు సి బలోపేతం కొరకు, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, జిల్లా కార్యదర్శి మూడుకుంతల గంగరాజు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు సందీప్, పంది రాజు గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.ఇటీవల అనారోగ్యంతో చికిత్సపొందుతూ పరమపదించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు,సీనియర్ అడ్వకేట్ పెద్ది హయగ్రీవ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్ లో టిహెచ్ ఆర్ పంపిణీ చేసిన సర్పంచ్ తాళ్లూరి స్వప్న



**చింతకాని మే02ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు జగన్నాధపురం అంగన్వాడి సెంటర్లో టిహెచ్ ఆర్ గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న పంపిణీ చేశారు. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లకు సెలవు దినాలు ప్రకటించింది.ఈనెల 1 నుండి 31.వరకు కేంద్రాలకు సెలవులు ఇవ్వడంతో ఈ నెల మొత్తం రేషన్ శనివారం గర్భిణీ లకు,బాలింతలకు,6నెలల పిల్లల నుండి మూడు సంవత్సరాల వయసు పిల్లలకు,ప్రి స్కూల్ పిల్లలుకు(టిహెచ్ ఆర్ )బియ్యం పప్పు నూనె పాలు కోడిగుడ్లు లను టేక్ హోమ్ రేషన్ పంపిణి చేసారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కాసిమాల వెంకమ్మ,ఏఎన్ఎం రజిని,ఆశవర్కర్ బందెల అరుణ, ఆయా యరమాల పద్మ , గర్భిణీలు,బాలింతలు,పిల్లలు లు పాల్గొన్నారు.

## నీతి నిజాయితీకి మారుపేరు కొంగర అప్పయ్య

- అప్పయ్య సేవలు మరువలేనివి
- గ్రామ పునర్నిర్మాణంలో అప్పయ్య కృషి అభినందనీయం
- సిపిఐ మండల కార్యదర్శి యంగల



**బోనకల్, మే 2 (ప్రజా జ్యోతి):** సిపిఐ సీనియర్ నాయకులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ కొంగర అప్పయ్య సేవలు మరవలేనివని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కొంగర అప్పయ్య 28వ వర్ధంతి సభను నిర్వహించారు. ముందుగా అప్పయ్య స్మారక స్థూపానికి యంగల ఆనందరావు, కుటుంబ సభ్యులు కొంగర రామారావు, కొంగర కృష్ణయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... అనాడు వరదల్లో బ్రాహ్మణపల్లి గ్రామం పూర్తిగా ధ్వంసమైందని, గ్రామ పునార్మిణంలో ఆయన కృషి అభినందనీయమన్నారు. అప్పయ్య 30 యేళ్లు సర్పంచ్గా బడుగు, బలహీన వర్గాలకు నిష్పాక్షపాతంగా సేవలందించేవారన్నారు. నీతి, నిజాయితీకి మారు పేరుగా నిలిచేవాడని, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల మన్ననలు పొందాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఏలూరి రమేష్, టిడిపి గ్రామ కార్యదర్శి పాటిబండ్ల సుబ్బారావు, సిపిఎం శాఖ కార్యదర్శి పారుపల్లి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మే 4న ప్రజావాణి కార్యక్రమం రద్దు

- మెగా జాబ్ మేళా నిర్వహణ సందర్భంగా ప్రజావాణి నిర్వహించుట లేదు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలో మే 4న నిర్వహించు మెగా జాబ్ మేళా సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అగ్ని ప్రమాదనికి గురైన పంటను పరిశీలించిన అధికారులు

**చింతకాని మే02 ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు :**తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో చింతకాని మండల వ్యాప్తంగా నిన్న జరిగిన అగ్ని ప్రమాదంతో రైతులు పంట నష్టంకి ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారాన్ని అందించేటందుకు అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేశారు. నిన్న మండల వ్యాప్తంగా జరిగిన అగ్ని ప్రమాదాల విషయమై స్థానిక శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకు వెళ్లిన నేపథ్యంలో.ఈరోజు బస్వాపురం గ్రామంలో మరియు పలు గ్రామాల్లో మండల రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాల లో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో.మండల రెవెన్యూ అధికారి ఏకవీర, గ్రామ జిపిఓ మౌనికతో పాటుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి,బస్వాపురం సర్పంచ్ ఆవుల నరసింహారావు సయ్యద్ ఉస్మాన్, బొడ్డు కొండలరావు, దొడ్డ రాంబాబు, కన్నెబోయిన పాండురంగారావు, మామిడాల వెంకటేశ్వర్లు,లోయ ఉపేందర్ పాల్గొన్నారు.



# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక నియోజకవర్గం స్థాయి సమావేశం

- మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు






**చింతకాని/మధిర మే01ప్రజాజ్యోతి ప్రతినిధి :**ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పాల్గున్నారు ఈ సందర్భంగా ఎ ఎమ్ సిచైర్మన్ లుబండారు నరసింహారావు,అంబటి వెంకటేశ్వరరావు,మాట్లాడుతూ, తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మార్చి 6, 2026 నుంచి జూన్12, 2026 వరకు 99 రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా "ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ) ను అమలు చేస్తోంది. ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు చేరువ చేయడం, పెండింగ్ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం,ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడానికి, మార్చి 6 నుంచి జూన్12వరకు 99రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణను ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' ను అమలు చేస్తున్నాం.ఈ 99రోజుల పాటు ప్రభుత్వం మీ ముందుకు వచ్చింది. క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం: గ్రామ స్థాయిలోనే గ్రామ సభలు, పౌర సేవలు నిర్వహించి, పెండింగ్ ఫైళ్లను, ప్రజా సమస్యలను స్పాట్‌లోనే పరిష్కరిస్తాం.అర్హులందరికీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు,పెన్షన్లు,ఆరోగ్యశ్రీ,రైతు భరోసా వంటి పథకాలు అర్హులైన పేదలకు అందుతున్నాయా లేదా అని తనిఖీ చేసి,కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేస్తాం. మహిళా సాధికారత ఆరోగ్యం: మహిళా సంక్షేమ కార్యక్రమాలకు, గ్రామాల్లో పారిశుద్ధ్యానికి, మెరుగైన వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తాం. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటారు. అవినీతికి తావులేని, పారదర్శకమైన ప్రజా పాలనను తీసుకువస్తాం అని,ఈ సమావేశంలో గ్రామ మరియు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ పథకాలు,పాలనలో తీసుకున్న కీలక నిర్ణయాలపై సమగ్రంగా చర్చించారు. కార్యక్రమాల పురోగతిని సమీక్షించి,వాటి అమలును మరింత వేగవంతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో మిమిక్రి సుధాకర్ బృందం జానపద పాటలతో ఉత్సాహపరిచారుఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన ధనికుమార్,పిసిసి మెంబర్ శీలం ప్రతాప్ రెడ్డి,మధిర మర్కెట్ వైస్ చైర్మన్ సత్యనారయణ రెడ్డి,మత్కేపల్లి మర్కెట్ వైస్ చైర్మన్ పర్సగాని తిరుపతిరావు , మధిర పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు మిరియాల రమణగుప్తా,మధిర మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షులు సురంశెట్టి కిశోర్,ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షులు వెమిరెడ్డి సుధాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టి అదికార ప్రతినిధి కర్నాటి రామరావు ,నియొజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు నవీన్ రెడ్డి ,అలాగే మధిర మున్సిపల్ కౌన్సిలర్లు నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, అయిదు మండలాలకు సంబందించిన అని శాఖల అధికారులు, నియొజకవర్గ సర్పంచ్‌లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,డివిజన్ కమిటీ అధ్యక్షులు మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## లారీకి ₹4,000...కమిషన్‌కు షేర్!

- బోనకల్‌లో మార్కెట్ మాఫియా బహిరంగం"
- వచ్చిన కమిషన్ కు డైరెక్టర్, తనికి అధికారులు షేర్ అంట.?
- వెంటనే అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలి
- కోరుతున్న మండల రైతులు



**బోనకల్, మే 2 (ప్రజా జ్యోతి ):** మండలంలో రైతుల చెమటతో పండించిన మొక్కజొన్నకు సరైన ధర దక్కాలంటే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు ఇప్పుడు కొందరు అధికారుల దోపిడీకి అడ్డాగా మారుతున్నాయి. మండలంలోని ఒక గ్రామానికి చెందిన మార్కెట్ డైరెక్టర్, తనిఖీ అధికారులతో కుమ్మక్కై వ్యవస్థను మోసం చేస్తున్న దారుణం బయటపడ్డట్టు తెలుస్తుంది.? వివరాల్లోకి వెళితే... మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి రవాణా అవుతున్న లారీలను మధ్యలోనే ఆపి, "తనిఖీ" పేరుతో వసూళ్లు జరుపుతున్నారని సమాచారం.? ఒక్కో లారీకి ₹4,000 చొప్పున వసూలు చేసి, ఆ మొత్తాన్ని డైరెక్టర్, తనిఖీ అధికారులు సమానంగా పంచుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ? గత వారం రోజుల్లో కనీసం మూడు లారీల నుంచి ఇదే విధంగా డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది.?ఈ వ్యవహారం బయటకు రావడంతో స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. రైతులు, లారీ యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "రైతుకు మేలు చేయాల్సిన వారు, మధ్యలో దోచుకుంటే ఎలా?" అంటూ ప్రశ్నిస్తున్నారు.ఇప్పుడు ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి చేరినట్లు సమాచారం.? దీనిపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక మరోసారి మూసివేత పాలసీతో తప్పించుకుంటారా? అన్నది కీలకంగా మారింది.

**»» డైరెక్టర్‌పై చర్యలు తప్పవా?**

కమిషన్లు దండుకుంటున్న డైరెక్టర్ పై తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటారా. లేక మాకెందుకులే అని వదిలేస్తారా.? ఈ డైరెక్టర్ పై మండలంలో చర్చలు జోరుగా నడుస్తున్నాయి. ఆ డైరెక్టర్ ఎవరో అధికారులు తెలుసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

**»» తనిఖీ అధికారుల పాత్రపై విచారణ ఉంటుందా?**

**»» రైతుల దోపిడీకి చెక్ పడుతుందా?**

బోనకల్ ప్రజలు, రైతులు ఒకే మాట అంటున్నారు. "దోపిడీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఉద్యమం తప్పదు!" అంటూ రైతులు అంటున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందిస్తారో లేక వదిలేస్తారో చూద్దాం.?

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కొత్తపల్లి గురు ప్రసాద్

**మధిర ప్రజా జ్యోతి** దళిత రత్న గురుసేవ ఫౌండేషన్ చైర్మన్ ఎం ఆర్ ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్ శనివారం మధిరలో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో దెందుకూరు వాస్తవ్యులు బొబ్బిళ్ళపాటి ఆశీర్వాదం విజయలక్ష్మిల ప్రధమ కుమార్తె అమృత మహంత్ ల వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్డీవో కొత్తపల్లి ఆశీర్వాదం కంభంపాటి సీతారాములు రిటైర్డ్ ఎస్ఐ బొబ్బిళ్ళపాటి ప్రభాకర్ రావు కొత్తపల్లి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.





• తేమ శాతం కోసం ప్రైవేట్ వ్యాపారులకు ఒక మిషన్.. • ప్రైవేట్ వ్యాపారుల మిషన్లకు 14 శాతం అంట.? • మార్క్ ఫెయిడ్ అధికారుల మిషన్ కు 34% అంట.? • ఇది నిజమో కాదో అధికారులే తేల్చాలి.? • సామాన్య రైతులే వారి టార్గెట్ అంట..? • దందా కొనసాగిస్తున్న ప్రైవేటు వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి • కోరుతున్న మండల రైతులు

## మొక్కజొన్న కొనుగోలులో...

# ప్రైవేట్ వ్యాపారుల దందా.?

**మొక్కజొన్న పంట అమ్మకాలలో ప్రైవేట్ వ్యాపారులు, దళారుల దందా జోరుగా సాగుతున్నట్లు మండలంలో ప్రచారం జోరుగా సాగుతుంది. దీనితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.? సామాన్యులను ఆసరాగా చేసుకొని ప్రైవేట్ వ్యాపారులు ఈ దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.? వీరిపై అధికారులు దృష్టి సారించడం లేదంటూ జోరుగా ప్రచారం నడుస్తుంది. ప్రభుత్వం క్వింటాకు 2400 రూపాయలు మద్దతు ధర ప్రకటించినప్పటికీ మార్క్ఫెడ్ అధికారులతో కుమ్మక్కై ప్రైవేట్ వ్యాపారులు మాత్రం అంతకంటే తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.**

• బోనకల్, ప్రజాజ్యోతి



ప్రైవేట్ వ్యాపారుల దగ్గర మార్క్ఫెడ్ అధికారులకు కూడా కమిషన్లు తీసుకుంటున్నట్లు బహిరంగంగానే చెబుతున్నారు. దీనితో మొక్కజొన్న రైతులకు దాదాపు క్వింటాకు 600 నుండి 800 రూపాయలు నష్టపోతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్క్ఫెడ్ అధికారులు కూడా నిర్లక్ష్యంగా 20 రోజుల క్రితం పట్టించిన మొక్కజొన్నను కాటా వేయకుండా ప్రైవేటు వ్యాపారులు చెప్పిన వారికే కాటా వేస్తున్నట్లు బాధిత రైతులు అంటున్నారు. ప్రైవేట్ వ్యాపారులు సొంతంగా మిషన్ తెచ్చుకొని సామాన్య రైతుల వద్దకు వెళ్లి తేమ శాతం పరిశీలించి మీ మొక్కజొన్నలో తేమశాతం అధికంగా ఉన్నదనే నేపంతో ప్రైవేట్ వ్యాపారులు ధరలను భారీగా తగ్గించి రైతులకు నష్టాన్ని కలిగిస్తూ, వారి కష్టాన్ని దోచుకుంటున్నట్లు రైతులు ఆవేదనతో చెబుతున్నారు. మార్క్ పెడ్ యార్డులో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు సక్రమంగా చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారుల దందా విచ్చలవిడిగా సాగుతుందనీ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే ఒక వైపు వాతావరణం ఏ రోజు ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి. ఆరుగాలం పండించిన పంట నష్టపోతే దిక్కు తోచని పరిస్థితిలో రైతుల ఆలోచన మరొక పరిస్థితి.. ఈ విధంగా రైతులు ఆలోచిస్తుంటే ప్రైవేట్ వ్యాపారులు సామాన్య రైతులను ఆసరాగా చేసుకొని తేమ శాతం పేరుతో భారీగా మోసం చేస్తున్నట్లు కొంతమంది బాధ్యులు చెబుతున్నారు. ఇది ఎక్కడో జరుగుతుంది అనుకుంటే పొరపాటే. స్వయాన బోనకల్ మండల కేంద్రంలో జరుగుతుందని పలువురు బాధితులు అంటున్నారు. మార్క్ ఫెడ్ అధికారులు ప్రైవేట్ వ్యాపారస్తులతో కుమ్మక్కై సామాన్య రైతులను నష్టపరిచే విధంగా ప్రైవేటు వ్యాపారుల దగ్గర కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం తెలుస్తుంది.? అసలు విషయం ఏమిటంటే బోనకల్ సొసైటీలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి కి సంబంధించిన మనిషి ఉదయం నుంచి సాయంత్రం వరకు బోనకల్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలోనే ఉంటూ ప్రైవేటు వ్యాపారుల దగ్గర కమిషన్ తీసుకుంటున్నట్లు సమాచారం.? అతను చెప్పిన ప్రైవేట్ వ్యాపారుల మొక్కజొన్నలను కాటా వేస్తూ వారి దగ్గర భారీగా కమిషన్లు తీసుకుంటూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం కూడా తెలుస్తుంది.? దీనితో రైతులు తీవ్ర ఆందోళనతో ఇబ్బంది పడుతున్నట్లు కూడా తెలుస్తుంది.? ఇకనైనా అధికారులు స్పందించి ప్రైవేట్ వ్యాపారుల దందాను అరికట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



## బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు

- హౌసింగ్ పీడీ శ్రీనివాస్
- సమగ్ర విచారణలో ఆరోపణలు నిరాధారం
- అసత్య ప్రచారాలను నమ్మవద్దు
- పాలేరులో మంజూరైన ఇందిరమ్మ ఇంటిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ





**పాలేరు ఆర్.సి మే 02 ప్రజాజ్యోతి** బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు చేసినట్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దనీ హౌసింగ్ పీడీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పాలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఏప్రిల్ 29న నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారు నీలమ్మ మాట్లాడిన అంశంపై వివిధ మాధ్యమాలలో వస్తున్న ప్రచారాలపై లబ్ధిదారుని అర్హతపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర విచారణ నిర్వహించారనీ, ఈ మేరకు కూసుమంచి మండల అభివృద్ధి అధికారి టి. జశ్వంత్ కుమార్ పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈలతో కలిసి సంబంధిత లబ్ధిదారు పిల్లి నీలమ్మ ఇంటిని ప్రత్యక్షంగా సందర్శించి అర్హతలను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు.విచారణలో లబ్ధిదారు కుటుంబం బీపీఎల్ వర్గానికి చెందినదిగా నిర్ధారించబడింది అని, వారి కుటుంబానికి ప్రస్తుతం ఎటువంటి భూమి యాజమాన్యం లేదని తేలిందన్నారు. ఫీల్డ్ విజిట్ సమయంలో గమనించిన నివాస గృహం గతంలో పాడు బడిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు.ఇందిరమ్మ కమిటీతో పాటు సంబంధిత అధికారుల సిఫార్సుల మేరకు గృహం మంజూరు చేపట్టినట్లు, కుటుంబ నేపథ్యం పరిశీలించగా, పిల్లి మల్లయ్య వృత్తి రీత్యా మత్స్యకారుడు కాగా, నీలమ్మ దినసరి కూలి కార్మికురాలిగా జీవనం సాగిస్తున్నారని తెలిసింది. గతంలో జీవనోపాధి అవసరాల కోసం కొంత భూమిని విక్రయించినట్లు, అలాగే ఒక సంతానాన్ని విదేశాలకు పంపేందుకు కొంత మొత్తం రుణం తీసుకున్నట్లు విచారణలో వెల్లడైందనీ, కుటుంబంలోని కుమార్తె ఇంజినీరింగ్ (EEE) పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగంలో లేరనీ తెలిపారు.పై అంశాలన్నింటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, గృహ మంజూరు పూర్తిగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జరిగిందని, అర్హత లేని వారికి ఇళ్లు మంజూరు చేశారనే ఆరోపణలు అసత్యమని హౌసింగ్ పీడీ స్పష్టం చేశారు.ఇంకా, కుటుంబంలోని కుమారుడు ఉన్నత విద్య కోసం లండన్‌కు వెళ్లిన సందర్భంలో, మొత్తం 16,560 పౌండ్ల ట్యూషన్ ఫీజులో 16,000 పౌండ్లు యూనివర్సిటీ ఆఫ్ సాల్ఫోర్డ్ మాంచెస్టర్ నుండి గ్లోబల్ గోల్డ్ ఎక్సెలెన్స్ స్కాలర్‌షిప్ రూపంలో లభించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇది విద్యార్థి ప్రతిభను ప్రతిబింబించే అంశమని హౌసింగ్ పీడీ పేర్కొన్నారు.విచారణ సందర్భంగా పిల్లి నీలమ్మ మాట్లాడుతూ తాను మొదటిసారి వేదికపై మాట్లాడడంతో పొరపాటు పడ్డానని తెలిపారు. తమ కుమారుడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన తర్వాతే లండన్‌కు వెళ్లారని, కుమారుడిని విదేశాలకు పంపేందుకు రుణం, తమ అత్త మామలకు సంబంధించిన సుమారు 1.25 గుంటల భూమిని అమ్మి బంధువులు డబ్బులు సమకూర్చారని వివరించారు.తమ కుమార్తె ఇంజినీరింగ్ పూర్తి చేసి ప్రైవేట్ రంగంలో పని చేస్తోందని, ప్రభుత్వ ఉద్యోగంలో లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం ఎన్నో కష్టాలు అనుభవించిందని, కొన్నిసార్లు ఆహారం కూడా లేక ఇబ్బందులు పడ్డామని, భర్త మత్స్యకారుడిగా పనిచేస్తుండగా తాను కూలి పనులు చేసి పిల్లలను చదివించా మని, ఎవరినీ మోసం చేయలేదని, దయచేసి తమపై తప్పుడు ప్రచారం చేయవద్దని ఆమె కోరారు.ఈ విషయంపై అసత్య ప్రచారాలను నమ్మవద్దని హౌసింగ్ పీడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.